# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్ 28.09.2025 | 24 క్యారెట్లు 11,54.700 | కిలో వెండి 1,58,900 | 23 °C | సంపుటి:3 | సంచిక:272

www.vishalabharati.com




# బతుకమ్మ కుంటను ప్రారంభించిన సీఎం

- బతుకమ్మ కుంట పూర్వవైభవం
- ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- పేరు మార్చుతున్నట్లు ప్రకటన
- మాజీ ఎంపీ వి. హనుమంతరావు
- రూ. 7 కోట్ల వ్యయంతో పునరుద్ధరణ
- వీహెచ్ ఎప్పుడూ మార్గదర్శకులు
- హైడ్రా అధికారులు పునరుద్ధరించారు

*హైదరాబాద్‌లోని అంబర్‌పేట్ ప్రాంతంలో దశాబ్దాల పోరాటానికి, సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన బతుకమ్మ కుంట పూర్వవైభవం సంతరించుకుంది. అత్యంత కీలకమైన పరిణామంలో.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కుంటకు మాజీ ఎంపీ వి. హనుమంతరావు పేరు పెడుతున్నట్లు ప్రకటించారు. ఆదివారం బతుకమ్మ కుంటను ప్రారంభించిన సందర్భంగా సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు.*

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

దాదాపు 35 సంవత్సరాల పాటు కబ్జాదారుల నుండి ఈ కుంటను కాపాడటానికి అవిశ్రాంతంగా పోరాటం చేసిన వి. హనుమంతరావు (వీ.హెచ్.)కు దక్కిన గౌరవం ఇది. సుమారు ఐదు ఎకరాల విస్తీర్ణంలో రూ. 7 కోట్ల వ్యయంతో పునరుద్ధరించబడిన ఈ ప్రాంతానికి 'వి. హనుమంతరావు బతుకమ్మ కుంట' అని నామకరణం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఈ ప్రతిపాదనను అమలు చేయడానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా వీహెచ్ తనకు ఎప్పుడూ మార్గదర్శకులుగా ఉన్నారని.. ఇటీవల ప్రగతి భవన్‌కు

మిగతా 2లో

# భవిష్యత్ తరాల కోసం



# ఫ్యూచర్ సిటీ

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
- భారత్ ఫ్యూచర్‌సిటీ
- కీలక ముందడుగు పడింది
- ఎఫ్‌సీడీఏ కార్యాలయం
- రోడ్-1 నిర్మాణానికి భూమి పూజ
- రంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు
- భవిష్యత్తు కోసం ఫ్యూచర్ సిటీ



*తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భారత్ ఫ్యూచర్‌సిటీ ఏర్పాటు దిశగా కీలక ముందడుగు పడింది. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్ పేటలో ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ(ఎఫ్‌సీడీఏ) కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. అలాగే రావిర్యాల నుంచి అమనగల్ వరకు నిర్మించనున్న గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్-1 నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... విజయదశమి అన్ని విజయాలను చేకూరుస్తుందని తెలిపారు.*

2




# ఈ బాకీ కట్టు రా.. నాయనా!

- కాంగ్రెస్ గ్యారెంటీల మోసం
- బాకీ కార్డులతో ఎండగడతాం
- కేటీఆర్ పిలుపునిచ్చారు
- కార్డుల పంపిణీకి శ్రీకారం
- అబద్ధపు హామీలతో అధికారం
- దారుణంగా మోసం చేశారు
- ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు

2

*కాంగ్రెస్ గ్యారెంటీల మోసాన్ని బాకీ కార్డులతో ఎండగడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రకటించిన విధంగా కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీకి కేటీఆర్ శ్రీకారం చుట్టారు. ఆదివారం రోజున జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్‌లో కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు.*

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలకు జ్ఞాపకశక్తి తక్కువ, తాము చెప్పిన మాయమాటలను మరిచిపోతారన్న భ్రమల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారని విమర్శించారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను, ప్రజలకు

# భవిష్యత్ అంతా ఫ్యూచర్ సిటీదే



- తెలంగాణ ఫ్యూచర్ సిటీ
- తొలి పునాది రాయి వేశారు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- భట్టి విక్రమార్క మాట్లాడారు
- దేశ భవిష్యత్తును ప్రభావితం
- అవసరమైన అనుమతులు
- ఎయిర్‌పోర్ట్ నుండి నేరుగా కనెక్ట్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి తొలి పునాది రాయి వేశారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా.. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు దేశ భవిష్యత్తును ప్రభావితం చేయనుందని పేర్కొన్నారు. ఏ నగరానికి లేని వ్యవస్థ తెలంగాణకు రాబోతోందని, ఇది ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మించబడుతుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్టు కోసం కేంద్రం నుంచి

మిగతా 2లో




# స్థానిక సమరానికి సిద్ధం

- రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు
- ఎన్నికల సంఘం కార్యాచరణ
- ప్రణాళికను సిద్ధం చేసింది
- 1.67 కోట్లకు పైగా గ్రామీణ ఓటర్లు
- బహుళ దశల్లో నిర్వహించాలి
- ప్రక్రియ కోసం రూ. 350 కోట్ల బడ్జెట్
- సిబ్బంది నియామకం ప్రారంభం

2

# గ్రూప్-2 ఫలితాలు విడుదల

- గ్రూప్ 2 అభ్యర్థులకు శుభవార్త
- టీజీపీఎస్సీ ఫలితాలు విడుదల
- 783 పోస్టులకు నోటిఫికేషన్
- 782 మంది జాబితాను వెల్లడి
- 2022లో నోటిఫికేషన్ విడుదల
- పరీక్షను వాయిదా వేశారు
- జనరల్ ర్యాంకింగ్స్ ప్రకటన

2





# నిస్వార్థ సేవ, క్రమశిక్షణ ఆరెస్సెస్ బలాలు

- క్రమశిక్షణకు మారుపేరు ఆరెస్సెస్
- ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు
- 100 ఏళ్లు పూర్తి చేసుకుంది
- సేవలను ప్రధాని కొనియాడారు
- దేశం ముందు అనే నినాదం
- లెక్కలేనన్ని స్వచ్ఛంద సేవలు
- 125వ మన్ కీ బాత్‌లో ప్రధాని

2

*నిస్వార్థ సేవకు స్ఫూర్తి, క్రమశిక్షణకు మారుపేరు ఆరెస్సెస్? అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆరెస్సెస్ 100 ఏళ్లు పూర్తి చేసుకోబోతున్న నేపథ్యంలో ఆ సంఘం సేవలను ప్రధాని కొనియాడారు. నిస్వార్థ సేవ, క్రమశిక్షణ సంఘ్ నిజమైన బలాలు అన్నారు. 'దేశం ముందు' అనే నినాదంతో సంఘ్ పనిచేస్తుందని, ప్రతి చర్యలోనూ అది కనిపిస్తుందన్నారు. అలా నేటివరకు లెక్కలేనన్ని స్వచ్ఛంద సేవలు చేసిందన్నారు. అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రధాని మోదీ తన 125వ మన్ కీ బాత్ రేడియో ప్రసారంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా స్వదేశీ వస్తువుల వినియోగం గురించి మరోసారి మాట్లాడారు. ప్రజలు ఖాదీ వస్తువును కొనుగోలు చేయాలని కోరారు.*

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సోమవారం
28.09.2025
హైదరాబాద్

2

epaper:vishalabharati.com
www.vishalabharati.com

GENERAL NEWS



## 1న బంగాళాఖాతంలో అల్పపీడనం

**హైదరాబాద్:** ఉత్తర బంగాళాఖాతం, దానికి సమీపంలోని మధ్య బంగాళాఖాతంలో అక్టోబర్ 1వ తేదీన ఒక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. మంగళవారం నాటికి అదే ప్రాంతంలో ఉపరితల చక్రవాత ఆవర్తనం ఏర్పడుతుందని, ఆ తర్వాత ఉత్తర, మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనంగా మారుతుందని వాతావరణ శాఖ వివరించింది. ఉత్తర, మధ్య మహారాష్ట్ర, దక్షిణ గుజరాత్, సౌరాష్ట్ర ప్రాంతంలో అల్పపీడనం కొనసాగుతోందని, మంగళవారం నాటికి ఈశాన్యం అరేబియన్ సముద్ర ప్రాంతంలో మరో అల్పపీడనంగా ఏర్పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఉపరితల ద్రోణి ఒకటి పశ్చిమ విదర్భ, దాని సమీపంలోని మధ్య మహారాష్ట్ర ప్రాంతంలోని అల్పపీడన కేంద్రం నుంచి దక్షిణ ఛత్తీస్‌గఢ్, ఉత్తర కోస్తా ఆంధ్రా నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు కొనసాగుతోందని, ఇది సముద్ర మట్టం నుంచి సగటున 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉందని వివరించింది.

# బతుకమ్మ కుంటను ప్రారంభించిన సీఎం

మొదటి పేజి తరువాయి

జ్యోతిరావు పూలే పేరు పెట్టడంలో కూడా ఆయన సూచనలే కీలకంగా పనిచేశాయని గుర్తు చేసుకున్నారు. 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కూడా హనుమంతరావు సలహాలు తమకు ఎంతో విలువైనవని సీఎం తెలిపారు.

**సుందరీకరణతో జలకళ..**

ఎన్నో ఏళ్లుగా అక్రమ నిర్మాణాల చెరలో ఉన్న ఈ కుంటను హైడ్రా అధికారులు అద్భుతంగా పునరుద్ధరించారు. రూ. 7 కోట్లతో చేపట్టిన ఈ పునరుద్ధరణ పనుల్లో భాగంగా... చుట్టూ కాంక్రీట్ గోడతో పాటు మెట్లు, పిల్లలు ఆడుకోవడానికి ఆట స్థలం, వృద్ధులు సేద తీరడానికి బెంచీలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కుంట నిండుగా నీటితో కళకళలాడుతూ జలకళను సంతరించుకుంది. ఇకపై స్థానిక మహిళలు ప్రతి సంవత్సరం బతుకమ్మ వేడుకలను ఇక్కడే ఘనంగా జరుపుకునేందుకు అవకాశం లభించడంతో, ఈ ప్రాంతం ఒక ముఖ్యమైన

**ఎమ్మెల్యే కీలక ప్రతిపాదన..**

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఈ కార్యక్రమం సందర్భంగా మాట్లాడుతూ.. అంబర్‌పేట అభివృద్ధిలో రాజకీయాలు లేకుండా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాజీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని ఉద్దేశిస్తూ పరోక్ష విమర్శలు చేశారు. కిషన్ రెడ్డి 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా.. 10 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా ఉన్నా అంబర్‌పేట అభివృద్ధికి కృషి చేయలేదని విమర్శించారు. అభివృద్ధి కార్యక్రమాలకు రాజకీయాలు అతీతంగా సహకరించాలని కోరారు. అంబర్ పేట ఎమ్మెల్లే కాలేరు వెంకటేష్ ఈ కుంటకు మొదటగా వీహెచ్ పేరు పెట్టాలనే ప్రతిపాదనను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన సీఎం, రాజకీయాలకు అతీతంగా వీహెచ్ సేవలను గౌరవిస్తూ, పేరు మార్పుకు సానుకూలత వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారుడుగా, బీసీ నాయకుడుగా వీహెచ్ పోషించిన పాత్రకు ఈ పేరు మార్పు తగిన గౌరవంగా నిలిచింది.

# స్థానికి సమరానికి సిద్ధం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. రాష్ట్రంలోని 1.67 కోట్లకు పైగా గ్రామీణ ఓటర్లు పాల్గొననున్న ఈ ఎన్నికలను బహుళ దశల్లో నిర్వహించాలని ఎస్ఈసీ నిర్ణయించింది. గ్రామ పంచాయతీ (సర్పంచ్, వార్డు సభ్యుల) ఎన్నికలను మూడు దశల్లో, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించనున్నారు. ఈ మొత్తం ప్రక్రియ కోసం రూ. 350 కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదించగా.. ఇప్పటికే రూ. 3.08 కోట్లు విడుదలయ్యాయి.స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా రాష్ట్రంలోని 12,760 గ్రామ పంచాయతీలు, 1,12,534 వార్డులకు ప్రత్యక్షంగా ఎన్నికలు జరగనున్నాయి. అలాగే 5,763 ఎంపీటీసీలు, 565 జడ్పీటీసీలకు కూడా ఓటింగ్ నిర్వహిస్తారు. అయితే, 565 మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు (ఎంపీపీలు), 31 జిల్లాల జడ్పీ ఛైర్‌పర్సన్ స్థానాలకు మాత్రం పరోక్షంగా ఎన్నిక జరగనుంది. గ్రామ పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితంగా జరుగుతాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మాత్రం 11 గుర్తింపు పొందిన పార్టీలు, 31 నమోదు చేసుకున్న పార్టీలు తమ గుర్తులపై పోటీకి దిగనున్నాయి. దశలవారీగా పోలింగ్ వివరాలు చూసినట్లయితే.. మొదటి దశలో 41 మండలాల్లోని 1,098 గ్రామాలు, 9,324 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తారు. రెండో దశలో 272 మండలాల్లోని 5,910 గ్రామాలు, 52,190 వార్డులకు ఎన్నికలు జరుగుతాయి. మూడో దశలో 252 మండలాల్లోని 5,752 గ్రామాలు, 51,020 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తారు. ఎంపీటీసీ/జడ్పీటీసీ ఎన్నికలు రెండు దశల్లో జరగనున్నాయి. మొదటి దశలో 290 జడ్పీటీసీలు, 2,977 ఎంపీటీసీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. రెండో దశలో 275 జడ్పీటీసీలు, 2,786 ఎంపీటీసీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. మొత్తం గ్రామీణ ఓటర్లు 1,67,03,168గా ఎన్నికల సంఘం గుర్తించింది. వీరిలో 85,36,770 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఇక ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకాన్ని కూడా ఎస్ఈసీ ప్రారంభించింది. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు 651 మంది ఆర్వోలు, 2,337 మంది ఏఆర్వోలు సహా 1,98,258 మంది సిబ్బందిని వినియోగించనున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రెండు దశలకు కలిపి దాదాపు 2 లక్షల 7 వేల మంది సిబ్బంది పాల్గొంటారు. బ్యాలెట్ బాక్స్‌ల విషయానికి వస్తే, 1,72,916 బాక్సులు అవసరం కాగా.. ఇప్పటికే 1,18,547 బ్యాలెట్ బాక్స్‌లను సిద్ధం చేశారు.

# ఈ బాకీ కట్టు రా.. నాయనా!

మొదటి పేజి తరువాయి

పడ్డ బకాయిలను బాకీ కార్డు ఉద్యమంతో గుర్తుచేస్తామని చెప్పారు. దారుణంగా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో చెంప పెట్టు లాంటి సమాధానం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అరచేతిలో స్వర్గం చూపించి ఓట్లు దండుకున్న కాంగ్రెస్, 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి 700 రోజులైనా ఒక్కటీ నెరవేర్చలేదని విమర్శించారు. ఆడబిడ్డలకు నెలకు రూ. 2,500 ఇస్తామని చెప్పి... ఇప్పటికి ఒక్కో మహిళకు రూ. 55,000 బాకీ పడ్డారని చెప్పారు. వృద్ధులకు రూ. 4,000 పెన్షన్ ఇవ్వకుండా ఒక్కొక్కరికి రూ. 44,000 బాకీ ఉన్నారని తెలిపారు. అలానే విద్యార్థులకు స్కూటీ ఇవ్వలేదు కానీ, రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ మోసాలన్నింటినీ గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, ప్రజలను దారుణంగా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పే అద్భుత అవకాశం జూబ్లీహిల్స్ ప్రజలకు వచ్చిందని అన్నారు. ఇప్పుడు బుద్ధి చెప్పకపోతే మరో మూడేళ్లపాటు వారి అరాచకాలకు అడ్డే ఉండదని విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థి, మాగంటి గోపినాథ్ సతీమణి సునీతను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలను అమలు చేయడం లేదని బీఆర్ఎస్ ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే అమలుకాని హామీల వల్ల ఈ 22 నెలల కాలంలో రేవంత్ సర్కార్ ఒక్కొక్కరికి ఎంత బాకీ పడిందో తెలియచేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా "కాంగ్రెస్ బాకీ కార్డులను" పంపిణీ చేస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్స్‌ను శనివారం రోజున తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు కేటీఆర్ ఆవిష్కరించారు. కాంగ్రెస్ బాకీ కార్డులలో 8 అంశాలను ప్రస్తావించారు. తెలుగు, ఉర్దూ, ఇంగ్లిషు భాషల్లో ఈ బాకీ కార్డులను ముద్రించారు.

# భవిష్యత్ అంతా ఫ్యూచర్ సిటీదే

మొదటి పేజి తరువాయి

అవసరమైన అనుమతులు కూడా తీసుకువచ్చారని, ఇది కేవలం పాత నగరం కాదని, ఒరిజినల్ సిటీ అని సీఎం చెప్పినట్లు భట్టి గుర్తు చేశారు. ఫ్యూచర్ సిటీ ఎయిర్‌పోర్ట్ నుండి నేరుగా కనెక్ట్ అవుతుందని, ఇక్కడి నుండి బందరు పోర్ట్‌కు కూడా లింక్ చేసే ప్రణాళికలు ఉన్నాయని భట్టి తెలిపారు. అలాగే, భవిష్యత్తులో బెంగళూరుతో కూడా ఫ్యూచర్ సిటీకి కనెక్టివిటీ ఏర్పడుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రపంచ దేశాలను ఆహ్వానిస్తున్నారని, అభివృద్ధి కార్యక్రమాలతో ఫ్యూచర్ సిటీకి రావాలని పిలుపునిస్తున్నారని భట్టి పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ శంకుస్థాపన చూస్తుంటే.. కులీ కుతుబ్ షా రోజులు గుర్తుకు వస్తున్నాయనని ఆయన అన్నారు. కులీ కుతుబ్ షా నగరాన్ని ప్రజలతో నింపమని దేవుడిని ప్రార్థించినట్లుగానే, సీఎం రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీని అభివృద్ధి కార్యక్రమాలతో నింపాలని కోరుతున్నారని అన్నారు. అలాగే విదేశాలకు వెళ్లి స్థిరపడాలనుకునేవారు తిరిగి వచ్చి సెటిల్ అవ్వడానికి ఫ్యూచర్ సిటీ ఒక సరైన గమ్యస్థానంగా మారుతుందని భట్టి విక్రమార్క ఆశాభావం వ్యక్తం చేశారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ నగరం నిర్మాణం పూర్తి చేసుకోవాలని కోరుతున్నానని, భవిష్యత్తు అంతా ఈ ఫ్యూచర్ సిటీలోనే ఉందని ఆయన పేర్కొన్నారు.

# భవిష్యత్ తరాల కోసం ఫ్యూచర్ సిటీ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

చాలా మంది కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఫ్యూచర్ సిటీ వద్ద రేవంత్‌కు భూములు ఉన్నాయని, అందుకే నగరం కట్టుకుంటున్నాడని ఆరోపిస్తున్నారని అయితే అందులో ఏ మాత్రం నిజం లేదని తెలిపారు. తనకు భూములు ఉంటే అందరికీ కనిపిస్తాయని దాచిపెడితే దాగవని చెప్పారు. తన కోసం కాదని భవిష్యత్తు తరాల కోసం ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నట్టుగా తెలిపారు. చంద్రబాబు నాయుడు, వైఎస్సార్‌లు ముందు తరాల గురించి ఆలోచన చేశారని చెప్పారు. వారు ఆలోచన చేశారు కాబట్టే ఇప్పుడు ప్రపంచంతో పోటీ పడుతున్నామని అన్నారు. విదేశాల గురించి ఇంకా ఎన్నాళ్లూ చెప్పుకుంటామని... మనం కూడా అలా తయారు అవ్వాలి కదా అని అన్నారు. తనకు పదేళ్లు అవకాశం ఇస్తే... న్యూయార్క్, దుబాయ్‌లతో పోటీ పడేలా



నగరాన్ని ఏర్పాటు చేస్తానని తెలిపారు. న్యూయార్క్‌లో ఉన్నవారు కూడా ఫ్యూచర్ సిటీకి వచ్చేలా చేస్తానని చెప్పారు. అభివృద్ధి పనుల వల్ల నష్టపోయే వారిని అన్ని విధాలా ఆదుకుంటామని తెలిపారు. చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకుందామని... కోర్టుల చుట్టూ తిరిగి నష్టపోవొద్దని అన్నారు. ప్రభుత్వం ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. ఫ్యూచర్ సిటీకి మెరుగైన కనెక్టివిటీ కల్పిస్తున్నామని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలలో పోర్టు లేని ఒకే రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. అందుకే ఫ్యూచర్ సిటీకి మచిలీపట్నానికి 12 లేన్ల రహదారి నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి చెన్నైకి వయా అమరావతి బుల్లెట్ ట్రైన్‌కు కేంద్రం అంగీకరించిందని తెలిపారు. మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు, ఏడు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలను కవర్ చేసే 765 చదరపు కిలోమీటర్లకు పైగా విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. హైదరాబాద్‌పై జనాభా ఒత్తిడిని తగ్గించడం, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం వంటి లక్ష్యాలతో ఈ మెగా అర్బన్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌ను చేపడుతోంది. భారత్ ఫ్యూచర్ సిటీని "లైవ్, లెర్న్, వర్క్, ప్లే" అనే థీమ్‌తో ఒకే ఇంటిగ్రేటెడ్ జోన్‌లో ఉన్న పరిశ్రమలు, పాఠశాలలు, ఆసుపత్రులు, పార్కులు, షాపింగ్ కేంద్రాలతో అభివృద్ధి చేయనున్నారు. లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్, విద్య, నాలెడ్జ్-బేస్డ్ పరిశ్రమలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఇండస్ట్రీలు, వినోదం, ఎకో-టూరిజం వంటి రంగాలపై దృష్టి సారించనున్నారు.

# గ్రూప్-2 ఫలితాలు విడుదల

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో గ్రూప్ 2 అభ్యర్థులకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ శుభవార్త చెప్పింది. తెలంగాణలో గ్రూప్-2 ఫలితాలను టీజీపీఎస్సీ (TGPSC) ఆదివారం విడుదల చేసింది. మొత్తం 783 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయగా, ఒక్క పోస్ట్ మినహా 782 మంది జాబితాను వెల్లడించింది. ఒక్క పోస్టు ఫలితాన్ని టీజీపీఎస్సీ పెండింగ్‌లో పెట్టింది. 2022లో గత ప్రభుత్వ హయాంలో గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదలైంది. అభ్యర్థులు డిమాండ్ చేయడంతో పరీక్షను వాయిదా వేశారు. ఈ క్రమంలో ప్రభుత్వం సైతం మారింది.కాంగ్రెస్ ప్రభుత్వం పరీక్షల తేదీలు ప్రకటించి, 2024 డిసెంబరులో రాత పరీక్ష నిర్వహించింది. 2025 మార్చి 11న గ్రూప్ 2 పోస్టులకుగానూ జనరల్ ర్యాంకుల జాబితాను వెల్లడించింది. అనంతరం షెడ్యూల్ ప్రకారం గ్రూప్ 2 మెరిట్ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ సైతం టీజీపీఎస్సీ పూర్తి చేసింది. దసరా పండుగ నాటికి శుభవార్త అందించాలని భావించిన కమిషన్ గ్రూప్ 2 తుది ఫలితాలు విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థులకు దసరా కానుకగా గ్రూప్ 2 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఆదివారం విడుదల చేసింది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 783 గ్రూప్ 2 పోస్టులకు 2024 డిసెంబర్ 15, 16 తేదీలలో రాత పరీక్ష నిర్వహించారు. గ్రూప్ 2 అభ్యర్థుల మార్కులను,





జనరల్ ర్యాంకు జాబితాను టీజీపీఎస్సీ మార్చి నెలలో ప్రకటించింది. గ్రూప్ 2 పరీక్షకు హాజరైన అభ్యర్థులు ఫలితాలు చెక్ చేసుకుని సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు హాజరయ్యారు. అంతా పరిశీలించాక మెరిట్ ప్రకారం రిజర్వేషన్ల ఆధారంగా ఆయా పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసింది టీజీపీఎస్సీ. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఒకసారి గ్రూప్ 2 పోస్టులు భర్తీ చేశారు. తరువాత మరోసారి గ్రూప్ 2 నిర్వహించినా పేపర్ల లీకులతో పలు ఎగ్జామ్స్ తో పాటు ఈ పరీక్షల ఫలితాలు రద్దు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం టీజీపీఎస్సీలో ప్రక్షాళన చేసింది. ఇటీవల గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాల తరువాత జనరల్ ర్యాంకింగ్స్ సైతం ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల చేసింది. గత ఏడాది డిసెంబర్ నెలలో పరీక్ష నిర్వహించి మార్చి 11న మార్కుల వివరాలు, జనరల్ ర్యాంకింగ్స్ విడుదల చేసి, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసి పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసింది. గ్రూప్ 2 పరీక్ష ద్వారా మున్సిపల్ కమిషనర్, సబ్-రిజిస్ట్రార్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, ఏసీటీవో, తహసిల్దార్, ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్, డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ ఆఫీసర్, మండల పంచాయతీ అధికారి, అసిస్టెంట్ బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనున్నారు.


# నిస్వార్థ సేవ, క్రమశిక్షణ ఆరెస్సెస్ బలాలు

**విశాలభారతి, జాతీయం:**

ఆర్‌ఎస్‌ఎస్‌ను ప్రశంసిస్తూ 'కొద్ది రోజుల్లో మనం విజయదశమిని జరుపుకోబోతున్నాం. ఈసారి ఈ వేడుకలు మరింత ప్రత్యేకమైనవి. ఈ రోజున, ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ శతాబ్దపు ప్రయాణం అద్భుతమైనది మాత్రమే కాదు. స్ఫూర్తిదాయకం. వందేండ్ల క్రితం RSS స్థాపించిన సమయంలో మన దేశం బానిసత్వ సంకెళ్లలో బాధకు గురవుతోంది. శతాబ్దాల నాటి ఆ బానిసత్వం మన ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవంపై భారీ గాయాన్ని చేసింది. అందుకే దేశ స్వాతంత్ర్యంతో పాటు, దేశాన్ని సైద్ధాంతిక బానిసత్వం నుంచి విముక్తి చేసేందుకు 1925లో కేబీ హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (RSS)ను స్థాపించారని మోదీ అన్నారు.

**ముందుండేది ఆరెస్సెస్ సేవకులే...**

'హెడ్గేవార్ తర్వాత గురు గోల్వాల్కర్ దేశానికి సేవ చేయడానికి ఈ మహా యజ్ఞాన్ని ముందుకు తీసుకెళ్లారు. నిస్వార్థ సేవాస్ఫూర్తి క్రమశిక్షణ ఇవే సంఘ్ నిజమైన బలాలు. వందేళ్లుగా RSS విరామం, విశ్రాంతి లేకుండా దేశ సేవలో అవిశ్రాంతంగా నిమగ్నమై ఉంది' అని మోదీ కొనియాడారు అన్నారు. 'ఏదైనా ప్రకృతి వైపరీత్యం సంభవించినప్పుడు ముందుగా అక్కడికి చేరుకునేది ఆర్‌ఎస్‌ఎస్ స్వచ్ఛంద సేవకులే. లెక్కలేనన్ని ఆర్‌ఎస్‌ఎస్ స్వచ్ఛంద సేవకుల ప్రతి చర్యలోనూ, 'దేశం ముందు' అనే స్ఫూర్తి ఎల్లప్పుడూ అత్యున్నతంగా ఉంటుంది' అని అన్నారు.



**ఉమెన్ నేవీ ఆఫీసర్లతో మోదీ సంభాషణ...**

ఈ సందర్భంగా ఉమెన్ నేవీ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమాండర్ దిల్నా, లెఫ్టినెంట్ కమాండర్ రూపతో ప్రధాని ఫోన్‌లో సంభాషించారు. సముద్ర గర్భంలో వారు చూపుతున్న తెగువను ప్రధాని ప్రశంసించారు. భారత పుత్రికలు కఠినమైన పరిస్థితులను సైతం సమర్థంగా ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్నారని కొనియాడారు.

**ఛఠ్‌ను యునెస్కో వారసత్వ జాబితాలో చేర్చేందుకు కృషి...**

మన పండుగలు మన సంస్కృతిని సజీవంగా ఉంచుతాయని మోదీ అన్నారు. ఛాఠ్ పూజ గురించి ప్రస్తావించారు. 'ఒకప్పుడు ఛఠ్ పూజ స్థానికంగా మాత్రమే ప్రసిద్ధి. ఇప్పుడు ప్రపంచ పండుగగా మారుతోంది. ఛఠ్ మహాపర్వాన్ని యునెస్కో అవ్యక్త సాంస్కృతిక వారసత్వ జాబితాలో చేర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రపంచ పండుగగా గుర్తించినప్పుడు ప్రపంచంలోని వివిధ మూలల్లోని ప్రజలు ఈ పండుగ యొక్క గొప్పతనాన్ని అనుభవించగలుగుతారు' అని అన్నారు. ప్రభుత్వ ప్రయత్నాలతో కోల్‌కతా దుర్గా పూజను యునెస్కో జాబితాలో చేర్చారని ఆయన గుర్తుచేశారు.

**ఖాదీ వస్తువులే కొనుగోలు చేయండి...**

అక్టోబర్ 2 గాంధీ జయంతి అని గుర్తుచేసుకుంటూ.. దురదృష్టవశాత్తు స్వాతంత్ర్యం తర్వాత దేశంలో ఖాదీ పట్ల ఆకర్షణ తగ్గిందని, కానీ గత 11 సంవత్సరాలుగా ఖాదీ పట్ల ఆకర్షణ గణనీయంగా పెరిగిందన్నారు. అమ్మకాలు క్రమంగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. "అక్టోబర్ 2న ఖాదీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను. గర్వంగా చెప్పండి, ఇది స్వదేశీ అని" అని ఆయన అన్నారు.

**భగత్ సింగ్, లతా మంగేష్కర్‌కు నివాళి...**

స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్, ప్రముఖ గాయని లతా మంగేష్కర్ జయంతి సందర్భంగా వారికి మోదీ నివాళులు అర్పించారు. అమర్ షహీద్ భగత్ సింగ్ ప్రతి భారతీయుడికి, ముఖ్యంగా దేశ యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు. లతా మంగేష్కర్ దేశభక్తి గీతాలు దేశ ప్రజలను ఎంతో ప్రేరేపించించాయని తెలిపారు. మంగేష్కర్ పాడిన 'జ్యోతి కలాష్ చల్కే' పాటను రేడియో ప్రసారంలో వినిపించారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సోమవారం
28.09.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com





# అన్నం పరబ్రహ్మ స్వరూపం

## కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్

చౌటుప్పల్, విశాలభారతి:

మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి కమాన్ దగ్గర భగత్ సింగ్ నగర్ కాలనీ లో గత 4 సంవత్సరాలుగా దేవీ నవరాత్రి ఉత్సవాలను వైభవపీతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం వారి చేతుల మీద ప్రారంభించారు.తదనంతరం వారు మాట్లాడుతూ అన్న పరబ్రహ్మ స్వరూపం,అన్ని దానాల కన్నా అన్నదానం నిన్న అని అన్నారు.ఆ మ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా అందరిపై ఉండాలని అమ్మవారిని మనసారా వేడుకున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,మాజీ కౌన్సిలర్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్,భావనపల్లి ఆనంద్,సతీష్ లింగస్వామి శివశంకర్, రాజశేఖర్, నరేందర్, అంకిత్, మచ్చేందర్,దశరథ,ప్రవీణ్, మరియు కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు



# సీఎం రేవంత్‌ని కలిసిన చిలుక మధుసూదన్ రెడ్డి

పెద్ద అంబర్‌పేట్, విశాలభారతి:

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్‌ఖాన్‌పేటలో ఆదివారం ఉదయం భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవనం, గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, “మహేశ్వరం నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులు, సాధారణ ప్రజలు లాభపడే విధంగా రహదారులు, వసతులు విస్తృతంగా అందుబాటులోకి వస్తున్నాయి. గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్ నిర్మాణం భవిష్యత్ తరాలకు మైలురాయి కానుంది” అని అన్నారు.అలాగే, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి మార్కెట్ కమిటీ తరపున తాను కృషి చేస్తానని, అభివృద్ధి యాత్రలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ కూడా భాగస్వామి అవుతుందని పేర్కొన్నారు.



# దుర్గామాతను దర్శించుకున్న బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్

## తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్

రాజేంద్రనగర్, విశాలభారతి:

రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగీరు మున్సిపాలిటీ ఫరిది లో వివిధ కమిటీల ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాలను తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సారి కూడా అమ్మవారి నవరాత్రులు ఈ సారి కూడా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆ విధంగానే ప్రజలందరూ సుభిక్షంగా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారి కృపాకటాక్షం ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు భక్తులు అభిమానులు ప్రజా ప్రతినిధి పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.

## యువతి అదృశ్యం



**ఆర్మూర్, విశాలభారతి:** ఆర్మూర్ మండలం మచ్చర్ల గ్రామానికి చెందిన స్వప్న తన భర్తతో గొడవ జరగడంతో శనివారం ఉదయం తన కుమార్తె పది సంవత్సరాల పాపను తీసుకొని అదృశ్యం అయింది. భర్త రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లుఆర్మూర్ పట్టణ సిఐ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే సీఐ ఫోన్ నెంబర్ 8712659858, ఎస్సై ఆర్మూర్ 8712578207, పోలీస్ స్టేషన్ ఆర్మూర్ 8712659753 సమాచారం అందించాలని కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై బిఆర్ఎస్ ఫోకస్



తిరుమలగిరి,విశాలభారతి:

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తిరుమలగిరి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ తన నివాసంలో తుంగతుర్తి నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులతో మాట్లాడినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని, గ్రామ స్థాయి నుండి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మమేకం కావాలని నాయకులకు సూచించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ బలాన్ని మరింత పెంచేందుకు సమష్టిగా పనిచేసి, బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేయాలని అన్నారు.

# కరుణా మందిరంలో ఘనంగా మహా చండీయాగం

పెద్ద అంబర్ పేట్ , విశాలభారతి:



పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని పసుమాముల సాయి విహార్ కాలనీలోని శివ సాయి కరుణా మందిర సాయిబాబా దేవాలయంలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా మహా చండీయాగం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబ సమేతంగా దంపతులు పాల్గొని భక్తిశ్రద్ధలతో యాగంలో భాగమయ్యారు.దేవాలయ చైర్మన్ పరంకుషా రావు ఆధ్వర్యంలో బాలాచార్యుల నేతృత్వంలో మహా చండీయాగం వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా జరిగింది. అనంతరం బాలాచార్యులు మాట్లాడుతూ, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సిరి సంపదలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆశీర్వదించారు. సంతానం లేని వారికి సంతానం, విద్యా-ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ఇక్కడ కోరుకున్న కోరికలన్నీ అమ్మవారి అనుగ్రహంతో నెరవేరుతాయని తెలిపారు. దేవాలయ చైర్మన్ పరంకుషా రావు మాట్లాడుతూ, ఇలాంటి ధార్మిక కార్యక్రమాల ద్వారా సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం పెరుగుతుందని, భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు, గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులందరికీ అన్నదానం నిర్వహించారు.

# అడ్డగోలు నిర్మాణాలు.. అడిగేది ఎవరు..?

### మణికొండ మున్సిపాలిటీలో ఇష్టారాజ్యం

### బిల్డర్లు ఆడింది ఆట.. పాడింది పాట..

### కళ్ళు మూసుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులు..

### నిబంధనలకు విరుద్ధంగా ఆధారంగా అంతస్తుల నిర్మాణం

### మామూళ్ల మత్తులో ఉన్నతాధికారులు



రాజేంద్రనగర్, విశాల భారతి :

మణికొండ మున్సిపాలిటీలో అడ్డగోలుగా నిర్మాణాలు జరుగుతున్న అడిగేది ఎవరు అనే చందంగా నడుస్తుంది. కొందరు బిల్డర్లు తమ ఇష్టారాజ్యంగా అదనపు అంతస్తులు వేస్తున్నా కూడా మణికొండ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు మామూళ్ల మత్తులో పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అందిన కాడికి లక్షల్లో డబ్బులు దండుకుంటూ నిర్మాణదారులకు మోకరిల్లుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని చింత చెట్టు సమీపంలో ఓ బిల్డర్ నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నాడు. ఈ విషయం మణికొండ మున్సిపల్ అధికారులకు తెలిసిన కూడా ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు. అదేవిధంగా వెంకటేశ్వర కాలనీలో ఇబ్బడి ముబ్బడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న కూడా అధికారులు మాముళ్ల మత్తులో జోగుతున్నారని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మణికొండ మున్సిపల్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో వందల మణికొండ మున్సిపల్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ విషయంలో ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. మాకు ముడుపుల మూటలు ముట్ట చెబితే చాలు అన్న విధంగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంలో ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోవడంలేదని తెలుస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అక్రమ నిర్మాణాల విషయంలో స్పందించి అక్రమార్కులపై ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.




## పార్థివదేహానికి నివాళులు

### మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్

తిరుమలగిరి,విశాలభారతి:

తిరుమలగిరి మునిసిపాలిటీ పరిధిలో 3వ వార్డ్ ఆదర్శనగర్ కాలనీ లో తిరుమలగిరి మండల టిఆర్ఎస్వి నాయకులు కారిపోతుల నరేష్ తల్లి మరణించడం తో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ వారి నివాసానికి వెళ్లి శోక సంద్రంలో ఉన్న వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి,పార్థివ దేహనికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వారి వెంట బర్ల వెంకన్న, టిఆర్ఎస్వి నాయకులు పత్తేపురం త్రిశూల్, బొండ్ల జగన్, విష్ణు తదితరులు శ్రద్ధాంజలి ఘటించి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.



## నరేంద్ర మోడీ ప్రయోజిత కార్యక్రమం

### బిజెపి పట్టణ అధ్యక్షులు కడారి కల్పన యాదవ్

చౌటుప్పల్, విశాలభారతి:

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో 28,29,32 ,39, 40, 51 ,53, 56 బూతులలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 126 వ,ప్రాయోజిత కార్యక్రమం(మనసులో మాట) ఈ యొక్క కార్యక్రమంలో దేశ ప్రజలనుద్దేశించి నరేంద్ర మోడీ మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని చౌటుప్పల్ పట్టణ బిజెపి అధ్యక్షురాలు కడారి కల్పనా యాదవ్ ఆధ్వర్యంలో టెలివిజన్లో వీక్షించారు. తదనంతరం కడారి కల్పన యాదవ్ మాట్లాడుతూ, ప్రధాని మోడీ మాట్లాడిన వాక్యాలను వివరిస్తూ భారత స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ పుట్టినరోజు అదేవిధంగా గాయని లతా మంగేష్కర్ జన్మదినం అని గుర్తు చేశారు.భగత్ సింగ్ ఆంగ్లేయులకు వారు వారి మిత్రబృందం బందీలుగా దొరికినప్పుడు మమ్మల్ని ఉరి తీయొద్దు కాల్చి చంపండి అని వారికి లేఖ రాశారు. కార్యక్రమంలో మాన్ కి బాత్ చౌటుప్పల్ మున్సిపల్ కన్వీనర్ రమణగోని శంకరయ్య,సీనియర్ నాయకులు దూడల బిక్షం గౌడ్,గుజ్జుల సురేందర్ రెడ్డి,ఊడుగు వెంకటేశం గౌడ్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు గౌరమ్మ ఉయ్యాలో

### రామారావు నగర్‌లో సంబరాలు

కూకట్ పల్లి, విశాలభారతి:



కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని రామారావు నగర్ ప్రాంతాలు బతుకమ్మ సంబరాలతో కళకళ లాడాయి. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు గౌరమ్మ ఉయ్యాలో అంటూ స్త్రీలు సమూహాలుగా పాడిన పాటలతో వీధులన్నీ మారుమోగాయి. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను మహిళలు కూడళ్లకు తీసుకువచ్చి గుంపులుగా చేరి పాటలతో, ఆటలతో హోరెత్తించారు. రామరావు నగర్‌లో ఆడపిల్లల నుంచి పెద్దవారిదాకా అందరూ ఉత్సాహంగా పాల్గొని పండుగను జాతర వాతావరణంలో కొనసాగించారు. చప్పట్లు చరుస్తూ పాటకు తగ్గట్టే ఆటలాడుతూ, పూల వర్షం కురిపించినట్లుగా ఆనందం పంచుకున్నారు. ప్రతి ఇంటి మహిళలు తమ ఇళ్లలో తయారు చేసిన బతుకమ్మలను రంగుల పూలతో అలంకరించి తీసుకువచ్చారు. పూల సువాసన, పాటల రాగాలు, చప్పట్ల శబ్దాలతో ప్రాంతమంతా ఉత్సవమయ వాతావరణాన్ని సంతరించుకుంది. మహిళలు ఒకే తీరులో వలయంగా కూర్చుని ఆటలాడటం, పాటలు పాడటం చూసి చిన్నారులు కూడా ఉత్సాహంతో పాల్గొన్నారు. సాయంత్రం వరకు సాగిన ఈ అట్ల బతుకమ్మ వేడుకల్లో స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని ఒకరితో ఒకరు శుభాకాంక్షలు పంచుకున్నారు. రామారావు నగర్ అంతా పూల వర్ణాలతో మెరిసిపోతూ అట్ల బతుకమ్మ జాతర ఘనంగా ముగిసింది.



## బండ్లగూడలో ఘనంగా బతుకమ్మ జాతర

### జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, విశాలభారతి:** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో జాంద్ర సంఘము కమ్యూనిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ పండగను అభినందన్ గార్డెన్ బ్యాంకిట్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క బతుకమ్మ సంబరాలను ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ యొక్క బతుకమ్మ పండుగలో పాల్గొని అక్కచెల్లెమ్మ లతో కలసి బతుకమ్మ ఆడిపాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న మన బతుకమ్మ పండుగను తొమ్మిది రోజులు ఘనంగా నిర్వహిస్కుంటామని ఒక్కొక్క రోజు ఒక్కొక్క విధంగా అమ్మవారిని కొలుస్తూ తీరక్క పువ్వులతో బతుకమ్మను తయారుచేసి ఒక అమ్మవారిగా పూజించి గంగలో వదిలేస్తామని అంత విలువైన సంస్కృతి మనదని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక కాలనీవాసులు ఆడపడుచులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అమ్మవారి పూజలో పాల్గొన్న లష్కం జిల్లా సాధన సమితి నాయకులు

సికింద్రాబాద్, విశాలభారతి:



నవరాత్రి ఉత్సవల్లో భాగంగా ఆదివారం లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు చిలకలగూడ లోని నాగదేవత అమ్మవారి నీ దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని పవన్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమం లో నాయకులు సుధాకర్ రెడ్డి, యాదగిరి యాదవ్, మహేందర్ గౌడ్, ముక్క శ్రీనివాస్, బాలరాజ్ యాదవ్ లు పాల్గొన్నారు..

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం
29.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హయత్ నగర్ డివిజన్లోని రాజ్జప్ప నగర్ లో కాలనీవాసులు ఏర్పాటుచేసిన అమ్మవారి మండపాన్ని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో డివిజన్లోని ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండే విధంగా దీవించాలని అమ్మవారిని కోరుకున్నట్లు వారు తెలపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా(అర్బన్) ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, కేంద్ర సెన్సార్ బోర్డ్ సభ్యులు డాక్టర్ అప్పారావు,బిజెపి నాయకులు సురేష్,మధు సుధన్ ,వెంకట నారాయణ, ఓంకార్, అరుణ్, బీజేవైఎం సీనియర్ నాయకులు ఎర్ర ప్రేమ్తో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమాలలో పాల్గొన్న దండెం రాంరెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దండెం రాంరెడ్డి హయాత్‌నగర్ డివిజన్ యాచారం మండల పరిధిలో పలు శుభకార్యక్రమాలలో పాల్గొన్నారు. హయాత్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆయన వారి నూతన ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా యాచారం మండలం, నానక్ నగర్ గ్రామంలో బైకాని లక్ష్మీ వెంకటేష్ యాదవ్ దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమారుడు అఖిలేష్ యాదవ్ నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా దండెం రాంరెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆనందంగా, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



# విజయదశమి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం

**పెద్ద అంబర్ పేట్ , విశాలభారతి:**

రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ఆవిర్భావానికి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విజయదశమి పండుగను హయత్‌నగర్ వినాయక నగర్ కాలనీ కమిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు "హిందువు గా జీవించు హిందువునని గర్వించు... క్షణం క్షణం మా కణం కణం భరతమాతకే సమర్పణం" అనే నినాదాలతో కార్యక్రమం సాగింది. విజయదశమి ఉత్సవాలలో స్థానిక ప్రముఖులు, కాలనీ నివాసులు, స్వయంసేవకులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# బతుకమ్మ,రావణ వధ ఘనంగా నిర్వహించాలి

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు, విశాలభారతి:**

బతుకమ్మ,దసరా రావణ వధను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.సద్దుల బతుకమ్మ సందర్భంగా తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు.బతుకమ్మ ఆడే చెరువు పరిసరాలతో పాటు నిమజ్జన ప్రాంతాలవద్ద లైటింగ్,పారిశుధ్య పనులు,తాగునీటి వసతి, మైదానాలను చదును చేయడం వంటి పనులు పరిశీలించారు.యతి రాజారావు పార్కులో నిర్వహించే రావణ వద కార్యక్రమ ఏర్పాట్లను సైతం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తరతరాల తెలంగాణ జనజీవన సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ పండగని,తెలంగాణ ఆత్మగౌరవ ఉద్యమ చిహ్నం బతుకమ్మ అని తెలిపారు. మహిళలు అత్యంత ఉత్సాహంతో ఆటపాటలతో జరుపుకునే పండుగ బతుకమ్మ తొర్రూరు పట్టణంలో ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. మహిళలు ఆనందంగా పండుగను జరుపుకోవాలని కోరారు. పండుగ ప్రకృతితో మమేకమై పర్యావరణ పరిరక్షణకు ఇచ్చే ప్రాధాన్యతను తెలియజేస్తుందని ఆయన వెల్లడించారు. పూల బతుకమ్మను తీర్చిదిద్దడం, సామూహికంగా పాటలు పాడుతూ నృత్యం చేయడం తెలంగాణ మహిళల ఐక్యతకు, ఆనందానికి నిదర్శనమని అన్నారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుల బందోబస్తు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్ సొంటి రెడ్డి సంధ్యారాణి భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమయ్య,చాపల బాపురెడ్డి,గంజి విజయపాల్ రెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, గుండాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి పట్టణ రజక యువజన కమిటీ ఎన్నిక

**తిరుమలగిరి, విశాలభారతి :**



ఆదివారం రోజున తిరుమలగిరి రజక సంఘం అధ్యక్షుడు పులిమామిడి సోమన్న మరియు సంఘం పెద్దల సమక్షంలో తిరుమలగిరి రజక యువజన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కమిటీ అధ్యక్షుడు గా ఆమనగంటి వెంకటేష్, ఉపాధ్యక్షుడగా పులిమామిడి నాగరాజు,ప్రధాన కార్యదర్శి గా దామెరనరేష్,కోశాధికారి గా పులిమామిడి మహేష్, ప్రచార కార్యదర్శిగా ఆమనగంటి రాము,సహ ప్రచార కార్యదర్శిగా ఆమనగంటి కృష్ణ,గౌరవ అధ్యక్షుడు గా పులిమామిడి నరేష్, గౌరవ సలహాదారు గా పులిమామిడి నరేష్ లను ఎన్నుకొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలు స్ఫూర్తి కావాలి

## గోదా శ్రీరాములు

**వలిగొండ, విశాలభారతి:**




దేశం కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన విప్లవ వీరుడు భగత్ సింగ్ ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిగా మారాలని, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్టు కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు. వలిగొండ పట్టణ కేంద్రంలో జరిగిన భగత్ సింగ్ 118వ జయంతి కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కామ్రేడ్ మారోజు నరసింహ చారి ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న గోదా శ్రీరాములు మాట్లాడుతూ- స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్ సింగ్ ప్రాణాలను లెక్కచేయకుండా ఉరితాడును ఆలింగనం చేసి వీర మరణం పొందారని గుర్తుచేశారు. నేటి యువత భగత్ సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని, దేశవ్యాప్తంగా పాఠ్యపుస్తకాలలో ఆయన జీవిత చరిత్రను పొందుపరచాలని అన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, మెట్టు లక్ష్మీ నారాయణ, గుండెగాని నాగరాజు, బాలగోని రాజు, బాలగోని మచ్చగిరి, దాసరి మాణికుమార్, కనబోయిన శివ సాయి, ఆదిమూలం రమేష్, ఉప్పలయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగి పొర్లుతున్న భునాదిగాని చెరువు

## రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది

**వలిగొండ, విశాలభారతి:**





యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పైల్వాన్ పురం గ్రామంలో భునాదిగాని చెరువు నిండి పరవళ్ళు తొంగుతూ పొంగి పొర్లుతోంది. చెరువులోకి నీళ్లు చేరడంతో రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. చెరువు నీటిలో పూలను వెదజల్లుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల చెరువులు, కాలువలు నిండిపోవడమే రైతు బంగారు భవిష్యత్తుకు నాంది. పైల్వాన్ పురం భునాదిగాని చెరువుతో పాటు కంచనపల్లి, పులిగిల్ల, మొగిలి పాక గ్రామాల చెరువులకు కూడా నీరు అందేలా మన శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు కృషి చేస్తున్నారు. భవిష్యత్తులో ప్రతి రైతు పొలంలో నీరుపారుదల సదుపాయం అందేలా కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుంది" అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ మామిడి నరేందర్ రెడ్డి, నాయకులు బత్తిని సహదేవ్ గౌడ్, రేసు బుచ్చిరెడ్డి, మామిడి సత్తిరెడ్డి, కాసుల వెంకన్న గౌడ్, చిలుగూరు సత్తిరెడ్డి, పాశం స్వామి, పైళ్ల మల్లారెడ్డి, యాస అంజిరెడ్డి, యాస నికాష్ రెడ్డి, సిద్దయ్య చారి, జడిగా వెంకన్న, మర్ల లక్ష్మయ్యతో పాటు రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# టిప్పర్ ఢీకొని యువకుడు మృతి

**ఆర్మూర్, విశాలభారతి:**



నందిపేట్ మండలంలోని కోమట్ పల్లి గ్రామానికి చెందిన రాజేంద్రప్రసాద్( 40) మృతి చెందినట్లు ఎస్సై శ్యామ్ రాజ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం రాజేంద్రప్రసాద్ తన ఎలక్ట్రిక్ స్కూటర్ పై కూర్చొని కోమట్ పల్లిలోని మున్నూరు కాపు సంఘం వద్ద తన అత్త ఎర్రక్క అంత్యక్రియలు ముగిసిన తర్వాత భోజనం ఏర్పాట్లలో పాల్గొన్నాడు. అదే సమయంలో టిప్పర్ TS 12 UA 4281 నికాల్పూర్ గ్రామం నుండి షాపూర్ వైపు వెళుతుంది. డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో రోడ్డు పక్కన ఆగి ఉన్న ట్రాక్టర్ ను వెనక నుండి ఢీ కొట్టింది దీనివలన ఆగి ఉన్న ట్రాక్టర్ రాజేంద్రప్రసాద్ ను ఢీ కొట్టి పొట్టపై వెళ్ళింది. దీంతో ముక్కు నుండి తీవ్ర రక్తస్రావం చెంది సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య చిన్నోళ్ల లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని అజాగ్రత్తగా టిప్పర్ నడిపిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## కన్నుల పండుగగా అమ్మవారి పల్లకి సేవ

**రాజేంద్రనగర్, విశాలభారతి :**

శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాళీ మందిర్ డీడీ కాలనీలో అమ్మవారు ఆదివారం మంగళ చండి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం నుంచి మహిళలు, భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి పల్లకి సేవ అంగరంగ వైభవంగా జరిగింది. వివిధ ప్రాంతాల ప్రజలు, వందలాది మంది తరలివచ్చి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో డిడి కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# బీసీల 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

## బోడుప్పల్లో 345వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల

## బీసీలు రాజకీయంగా మరింత అభివృద్ధి చెందాలి

## అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య

**మేడిపల్లి, విశాలభారతి:**




బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 345వ ఆదివారం జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించాలి.ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రిజర్వేషన్ కోసం పోరాడుతున్న బీసీలకు న్యాయం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించి ప్రత్యేక జీవో జారీ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. త్వరలో రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం బీసీల రిజర్వేషన్ పకడ్బందీగా అమలు అదేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుని, వెనుకబడిన బీసీలకు ప్రాధాన్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని బీసీలను ఏకమై స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధికంగా పోటీ చేసి విజయం సాధించాలని అప్పుడే బహుజన రాజ్యాధికారం సహకారం అవుతుందని మైసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రాపోలు శ్రీరాములు, కామగళ్ల బాబు, గరుగుల యాకయ్య, బండారి సాయి, చిల్ల అంజయ్య, యేసు రాజు, రాకేష్, ముక్కెర్ల స్వామి, పాండు, ప్రవీణ్, వాసు, సుశాంత్, జానీ, శ్రీకాంత్, ప్రశాంత్, బద్రి, వెంకట్, సుజయ్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



## మతోన్మాద శక్తులను ఓడించడమే భగత్ సింగ్‌కు నిజమైన నివాళి

### మెట్టు లక్ష్మీనారాయణ

**వలిగొండ, విశాలభారతి:**

వలిగొండ మండలంలోని దుప్పల్లి గ్రామంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) గ్రామ శాఖ ఆధ్వర్యంలో కామ్రేడ్ భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కామ్రేడ్ మెట్టు లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, సిపిఐ మండల కార్యదర్శి సరిగంజి వీరస్వామి హాజరయ్యారు. వారు సంయుక్తంగా మాట్లాడుతూ – భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ 12 ఏళ్ల వయసులోనే ఉద్యమంలో పాల్గొని, కేవలం 23 ఏళ్లకే రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లతో పాటు ఉరిశిక్షను భరించి, దేశం కోసం ప్రాణాలు అర్పించిన విప్లవ మూర్తి అని కొనియాడారు. 1907 సెప్టెంబర్ 28న జన్మించిన భగత్ సింగ్, 1931 మార్చి 23న వీరమరణం పొందారని, ఆయన త్యాగమే యువతకు ఎప్పటికీ స్ఫూర్తి అని గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి కట్ల యాదగిరి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసింహ చారి, సిపిఐ సీనియర్ నాయకులు బాలగోని సత్యనారాయణ, నరిగే యాదయ్య, నోముల నరసయ్య, కావేటి సుధాకర్, ఏఐవైఎఫ్ గ్రామ శాఖ కార్యదర్శి బాలగోని రాజు, ఏఐవైఎఫ్ గ్రామ శాఖ నాయకులు పూదూరి అశోక్, రాపోలు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# కోహెడలో విద్యార్థి ఆత్మహత్య

## హయత్‌నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**



రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడ గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. బి.టెక్ విద్యార్థి ఒకరు ఆత్మహత్యకు పాల్పడ్డారని హయత్‌నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు.ఈ రోజు ఉదయం 09:55 గంటలకు ఆత్మహత్యపై డయల్-100కు కాల్ అందిందని, వెంటనే BC-1 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారని ఆయన వివరించారు. ప్రాథమిక విచారణలో మృతుడు రసూరి నవీన్ కుమార్ (19), తండ్రి ఇలయ్య, కురుమ కులానికి చెందినవారని తెలిపారు. నవీన్ కుమార్ కోహెడ గ్రామానికి చెందినవాడిగా, మంగళ్‌పల్లిలోని శ్రీ ఇందు కళాశాలలో బి.టెక్ రెండో సంవత్సరం చదువుతున్నట్టు తెలిపారు.ఈ రోజు ఉదయం 07:30 గంటలకు తన నివాసంలో సీలింగ్ ఫ్యాన్‌కు చీర కట్టుకుని ఉరివేసుకున్నట్టు తెలిసిందని ఇన్స్పెక్టర్ తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారని తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ వెల్లడించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం
28.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
5
vishalabharathi Telugu Daily
GENERAL NEWS



# శరన్నవరాత్రుల పూజలో పాల్గొన్న సింగిరెడ్డి పద్మా రెడ్డి

**మేడిపల్లి, విశాలభారతి:**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 9వ డివిజన్లో శేఖర్ రెడ్డి నిర్వహించిన చండీ హోమంలో మరియు వివేకానందనగర్ కాలనీ మరియు పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బుద్ధ నగర్ లో అమ్మవార్లను బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్ తో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి . ఈ సందర్భంగా పద్మా రెడ్డి మాట్లాడుతూ ఈ పూజలో పాల్గొనడం సంతోషంగా ఉందని శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని ప్రజలందరికీ ముందుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం జరిగిన అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ , మాజీ కార్పొరేటర్ కొత్త చందర్ , బింగి జంగయ్య యాదవ్, మరియు బ్రహ్మన్న గౌడ్ పాల్గొన్నారు.



# కోటి 11 లక్షలతో అమ్మవారికి అలంకరణ

**ఆర్మూర్, విశాలభారతి:**

నందిపేట్ మండల కేంద్రంలో పాతూరు రూపిని దుర్గాదేవి వద్ద ఆదివారం మహాలక్ష్మి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ఒక్క కోటి 11 లక్షలతో మండపంలో అలంకరించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అలంకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. దుర్గాదేవిని దర్శించుకోవడానికి భక్తులు వచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాగ ప్రశాంత్ ఉపాధ్యక్షులు ఎర్రం ప్రవీణ్, నాదస్వరం సాయికుమార్, అనిల్, బోడిగేపు అజయ్, మాజీ జెడ్పిటిసి ఎర్రంయమున ముత్యం, కొత్తూరు భరత్, ఎర్రం భోజేందర్, ఎర్రన్న, శంకర్, కంఠం నరేష్, ఎర్రం చిన్న ముత్యం, కంఠం రాజు, బంగ్లా ప్రవీణ్, చిలువేరు లడ్డు, చాట్ల సాగర్, గాండ్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ విజయదశమి వేడుకలు

**సికింద్రాబాద్, విశాలభారతి:**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా బౌద్ధనగర్ బస్తీలో విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక లలిత నగర్ లోని విజయ గణపతి దేవాలయ మండపంలో ఈ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిదిగా కన్నోజు భరద్వాజ్ అతిథిగా డాక్టర్ దత్తాత్రేయ , ప్రధాన వక్తగా భాగ్యనగరం సంభాగ్ సంఘ చాలక్ జి.కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు . రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నిత్య శాఖల ద్వార వ్యక్తి నిర్మాణం సేవల ద్వార ఆదర్శ సమాజ నిర్మాణానికీ, దేశానికి నిస్వార్ధంగా పని చేస్తుందని చెప్పారు. నమరనత,స్వదేశి,వర్యావరణ,కుటుంబ ప్రభోదన,సామాజిక విధులు అనే (పంచ పరివర్తన) 5 విషయాలలో మార్పుద్వార దేశాన్ని విశ్వగురువు నిలబెట్టవచ్చని చెప్పారు. బస్తీ ప్రముఖ్ డి నరేష్ ఈ కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.



# నవరాత్రి ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్న జక్కిడి రఘువీర్ రెడ్డి

**పెద్ద అంబర్‌పేట్, విశాలభారతి:**

శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధిలోని పలు కాలనీలలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆడపడుచుల బతుకమ్మ సంబరాలకు ప్రత్యేకంగా కోలాటం కర్రలు పంపిణీ చేశారు. కోలాటం ఆడుతూ సంతోషంగా సంబరాలు జరుపుకుంటున్న వారిని చూసి ఎంతో ఆనందంగా అనిపించిందని నిర్వాహకులు తెలిపారు. హయత్‌నగర్ హనుమాన్ టెంపుల్,హయత్‌నగర్–తొర్రూర్ చౌరస్తా, వినాయక్ నగర్ కాలనీ, పవనగిరి కాలనీ, లక్ష్మీ భవానీ కాలనీ, సౌత్ ఎండ్ పార్క్ కాలనీ లలో నిర్వహించిన ఈ కార్యక్రమాలకు స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమాలకు ఆహ్వానించిన కమిటీ సభ్యులకు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులకు, కాలనీ వాసులకు, శ్రేయోభిలాషులకు మరియు మిత్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# దేవి నవరాత్రి ఉత్సవాలలో ఉప్పల



**ఎల్బీనగర్, విశాలభారతి:**

దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తకుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో IVF ప్రధమ మహిళ ఉప్పల స్వప్న , కుమారుడు సాయి కిరణ్ కోడలు శార్వారీ , చిన్న కుమారుడు సాయి తేజ జైపాల్ రెడ్డి, అశోక్, లోకేష్, గోపి, సాయి, మనోహర్, మనికాంత్ , అఖిల్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు యువకులు ఉద్యమించాలి

## డ్రగ్స్ గంజాయి వ్యతిరేక సమాజాన్ని నిర్మిద్దాం

## ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్

**అడవిదేవులపల్లి, విశాలభారతి:**




మండల కేంద్రంలో షాహిద్ భగత్ సింగ్ గారి 118 వ జయంతి సందర్భంగా భగత్ సింగ్ గారి చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్‌లి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 27న జన్మించారనీ అన్నారు స్వాతంత్ర్య సమరయోధుడు, సోషలిస్ట్ విప్లవకారుడు. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడారు. లాహోర్ కుట్ర కేసులో భాగంగా అసెంబ్లీలో బాంబు విసిరి, బ్రిటిష్ పాలకులచే 23 మార్చి 1931న ఉరితీయబడ్డారు. "ఇంక్విలాబ్ జిందాబాద్" నినాదాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చారు. ఆయన ధైర్యం, దేశభక్తి ఇప్పటికీ ప్రేరణగా నిలుస్తాయి అన్నారు కాబట్టి ఆయన స్ఫూర్తితో విద్యార్థులు తమ ప్రాథమిక హక్కు అయినా విద్యా కోసం పోరాడాలని అన్నారు ఇప్పుడు ఉన్న ప్రభుత్వాలు వాళ్ల స్వార్థ రాజకీయాల కోసం నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చి విద్యారంగం పైన బలవంతంగా రుద్దుతుందని అన్నారు విద్యార్థులు ఈ యొక్క విద్యా విధానాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు అదేవిధంగా భగత్ సింగ్ తన చివరి దశలో నన్ను ఉరితీయవద్దు కాల్చి చంపండి అని కోరారు అంటే తన దేశం పైన చివరి శ్వాస విడవాలని తన సంకల్పంతోటి అలా అన్నారు కాబట్టి విద్యార్థులు చదువుకునే దశలో అంతటి సంకల్పంతో విద్యారంగంలో ముందుకు వెళ్లాలని అన్నారు అదేవిధంగా యువత భగత్ సింగ్ గారి ఆశయాలతో ముందుకు సాగాలి మాదకద్రవ్యాల పై వ్యతిరేకంగా పోరాడాలి అని అన్నారు ఈ సమాజాన్ని డ్రగ్స్ వ్యతిరేక సమాజాన్నిగా తీర్చిదిద్దే బాధ్యత ఈ యువత పైన ఉందని వారన్నారు కాబట్టి డ్రగ్స్ నిర్మూలన చేసే కర్తవ్యాన్ని భగత్ సింగ్ తెగువతో యువత తీసుకొని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు శివమణి కార్తీ శివ కిరణ్ సిపాయి వంశీ వరుణ్ నాగు కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత పల్లకి సేవ ఊరేగింపు



**ఆర్మూర్, విశాలభారతి:**

నందిపేట్ మండలంలోని మాయపూర్ గ్రామంలో దుర్గామాత పల్లకి సేవను ఊరేగింపు చేశారు. దుర్గామాతను ప్రతిష్టించి ఐదవ వార్షికోత్సవం సందర్భంగా ఊరేగింపు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. డప్పు వాయిద్యాలతో మహిళలు మంగళ హారతులతో పల్లకి సేవను గ్రామంలోని వీధులలో తిరిగారు. గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత మాలదారు స్వాములు, దుర్గామాత కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**పెద్ద అంబర్ పేట్ , విశాలభారతి:** రంగారెడ్డి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మంచి రెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ క్యామ మల్లేష్ పాల్గొని, కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొని పార్టీ కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు. అలాగే మాజీ శాసన సభ్యులు అంజయ్య యాదవ్, రాజేంద్రనగర్ ఇన్‌ఛార్జ్ కార్తీక్ రెడ్డి హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలో పార్టీ బలపరచడంపై, రాబోయే రాజకీయ ప్రణాళికలపై ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశానికి పెద్ద సంఖ్యలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై ఉత్సాహం ప్రదర్శించారు.

# అమ్మవారి ఆశీస్సులతో చెడుపై మంచి విజయం సాధించాలి



## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్

**సికింద్రాబాద్, విశాలభారతి:**

దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బౌద్ధ నగర్ లోని పలు అమ్మవారి మండపాలను బిజెపి నాయకులు సందర్శించారు. పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది . భక్తిశ్రద్ధలతో అమ్మ వారి మాల ధరించి నిష్ఠతో ప్రజలందరికీ చెడుపై మంచి విజయం సాధించాలని భగవంతుని కోరుతూ నిష్ట నియమాలతో నవరాత్రులు బతుకమ్మల కోలహాలం తో ప్రతి వీధి కూడా పండుగ వాతా వరణం లో బస్తిలన్నీ భక్తితో పూజ జరుపుకోవడం జరిగిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు సాయి ప్రసాద్ గౌడ్,దత్తు, అజయ్ నాయుడు,నర్సింగ్, సురేష్,అమరావతి, రూప్ సాయి,కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సికింద్రాబాద్‌లో ఘనంగ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు.

### అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

**సికింద్రాబాద్,విశాలభారతి:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సికింద్రాబాద్‌లో ఘనంగా జరుగుతున్నాయి.ఈసందర్భంగా అమ్మ వారు రోజు కొక అలంకరణలో పదకొండు రోజుల పాటు భక్తులకు దర్శనమిస్తున్నారు.నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి ఆలయాల్లో , వాడ వాడలా వెలిసిన అమ్మవారి మండపాల్లో కూడా ప్రతి రోజు ప్రత్యేక పూజలు జరుగు తు న్నాయి.భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.మేడిబావిలోని పోచమ్మ,ముత్యాలమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. ఆదివారం అమ్మ వారు లక్ష్మీదేవిగా భక్తులకు దర్శనం లక్ష్మిఇచ్చారు.ఆలయ ఫౌండర్ చైర్మన్ పరికిబండ కళాప్రకాష్ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.మహిళలు సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## చండీ హెూమంలో పాల్గొన్న భక్తులు


**సికింద్రాబాద్, విశాలభారతి:** నామాల గుండు ఉప్పల్ బస్తీలో జై భవాని ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో పూజలు ఘనంగా జరుగు తున్నాయి. ఆదివారం చండీ హెూమం నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో భక్తులు



అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దుర్గ మాత ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలి

**మునుగోడు, విశాలభారతి:** మండలంలోని జక్కల వారి గూడెంలో గ్రామంలో దుర్గామాత చల్లని దీవెనలు అందరిపై ఉండాలని ఆది



వారం శ్రీ భవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో పూజలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం 7.వ రోజు చండీ హెూమం నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమంలో జక్కల మల్లయ్య రావుల శ్రీను కర్నాటి యాదయ్య దోటి సైదులు జక్కల సైదులు దోటి శివ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.